



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 172 ది. 10-09-2024 | విజయవాడ | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ. 1/-


## సుద్దగడ్డ వాగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తాం: పవన్ కల్యాణ్

**కాకినాడ: సెప్టెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుద్దగడ్డ వాగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పారు. కాకినాడ జిల్లాలోని గొల్లప్రోలు మండలంలో పర్యటించిన పవన్.. ఏలేరు రిజర్వాయర్ పరిస్థితిపై కలెక్టర్‌తో మాట్లాడారు. ముంపు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. బుడమేరు గురించి మాట్లాడుతూ.. "బుడమేరు ఆక్రమణకు పాల్పడిన వారితో మాట్లాడాలి. ఆక్రమణ స్థలం అని తెలియక కొన్నవారు కూడా ఉన్నారు. అందరితో మాట్లాడి చర్యలు తీసుకుంటే మంచిది. నదులు, వాగుల ప్రాంతాల్లోని కట్టడాలపై ప్రజల్లో చైతన్యం రావాలి"అని పవన్ అన్నారు.

### మేము సైతం...వరద బాధితులకు

# సాయం కోసం

- సీఎం చంద్రబాబును కలిసి పెద్ద ఎత్తున విరాళాలు అందించిన పలువురు దాతలు
- వరద బాధితుల కోసం తోచిన సాయంతో ముందుకు రావాలన్న సీఎం పిలుపునకు భారీ స్పందన





**అమరావతి: సెప్టెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వరద బాధితులను ఆదుకునేందుకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలు వెల్లువలా వస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో స్థిరపడిన తెలుగువారు బాధితులను ఆదుకునేందుకు తమ వంతు చేయూతనిస్తున్నారు. వరద బాధితులను అందే సహాయ చర్యలను నిత్యం పర్యవేక్షిస్తూ 9 రోజులుగా విజయవాడ కలెక్టరేట్ లోనే ఉంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి పలువురు విరాళాల చెక్కులను అందజేశారు. దాతలకు సీఎం అభినందనలు తెలిపారు. చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో వచ్చిన వరదలతో తీవ్రంగా నష్టపోయిన బాధితులను తిరిగి సాధారణ స్థితికి చేర్చేందుకు తమ వంతు సహకారం అందిస్తున్న వారికి సీఎం కృతజ్ఞతలు తెలిపారు.

**జీఎంఆర్, ఏఐజీ హాస్పిటల్స్ విరాళాలు** సీఎంను కలిసి విరాళాలు అందించిన వారిలో...విశాఖపట్నానికి చెందిన జీఎమ్ఆర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చల్లా ప్రసన్న, సీఈఓ మనోమేరాయ్ రూ. 2.5 కోట్లు, ఏఐజీ హాస్పిటల్స్ ఛైర్మన్ డాక్టర్ డి.నాగేశ్వరరెడ్డి రూ.1 కోటి(ఆన్ లైన్ ట్రాన్సాక్షన్), వెల్ జాన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ అధినేత వెలమాటి జనార్ధన్ రావు రూ.1 కోటి చెక్కులను సీఎంకు అందించారు. మెప్మా తరపున ఐఏఎస్ తేజ్ భరత్ రూ.1 కోటి, ప్రసాద్ సీడ్స్ అధినేత ప్రసాద్ రూ.50 లక్షలు, తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో సింగపూర్ ప్రవాస తెలుగువారు రూ.17 లక్షల 50 వేలు, సిద్ధార్థ మెడికల్ కాలేజీ పూర్వవిద్యార్థి డాక్టర్ అమ్మన్న రూ.15 లక్షలు, పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు రూ.10 లక్షలు, ఎన్ఆర్ఐలు సురేష్ మానుకొండ, ఉప్పు వినోద్ బాబు, వరదా అమర్ రూ.10 లక్షలు అందించారు. ఏపీ ప్రభుత్వ డాక్టర్స్ అసోసియేషన్ నుండి డాక్టర్ ఐ.బాబ్జి శ్యామ్ కుమార్ రూ.6 లక్షలు, బెస్ట్ ఆగ్రో లైఫ్ లిమిటెడ్ యాజమాన్యం సూర్యదేవరబాబు-వెంకట రమా ప్రసాద్ రూ.5 లక్షలు, వల్లూరి రవీంద్రనాథ్, తేజ్, రూ.5 లక్షలు, మండపేట నియోజకవర్గం నుండి రైస్ మిల్లర్స్ తరపున రూ.5 లక్షలు, ఛాంబరాఫ్ కామర్స్ తరపున రూ.1.5 లక్షలు, రోటరీ క్లబ్ తరపున రూ.75 వేలకు సంబంధించిన చెక్కులను ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అందించారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ రూ.5 లక్షలు, బెస్ట్ ఆగ్రోలైఫ్ లిమిటెడ్ సంస్థ రూ.5 లక్షలు, ది అలమూరు తాలూకా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తరపున రూ.5 లక్షలు సీఎంకు అందజేశారు.తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం రూ.4 లక్షలు, టి.సతీష్ రూ.3 లక్షలు, పాలడుగు పార్వతిదేవి రూ.3 లక్షలు, ప్రసాద్ నాయుడు రూ.2 లక్షల 116, గాంధీ-వసుమతి రూ.2 లక్షల 16లు, కొత్తపల్లి గాంధీ రూ.1 లక్ష, కెవిఎస్వీ ప్రసాద్ రూ.1 లక్ష, యలమంచిలి విమలాబాయ్ రూ.1 లక్ష, తోటకూర రాజారత్నం బాబు రూ.1 లక్ష, టి.కిషోర్ కుమార్ రూ.1,11,116లు అందించారు. గారపాటి శ్రీలక్ష్మీ రూ.1 లక్ష, పులి వెంకటేశ్వర్లు రూ.1 లక్ష, కె. ప్రభాకర్ రావు రూ.75 వేలు, కరణం పద్మజ బంగారపు ఉంగరం, దివ్యాంగుడు వి.బాబూరావు కెఆర్ జడ్పీహైస్కూల్ ఓల్డ్ స్టూడెంట్ రూ.50 వేలు, కరుసల శైలజా రూ.50 వేలు, ఏ.బాలాజీ ప్రసాద్ రూ.50 వేలు, జీఎన్.బీ.వీ.ప్రసాద్ రావు రూ.50 వేలు, చలసాని సుబ్బారావు రూ.40 వేలు, చలసాని భార్గవి రూ.32 వేలు, జి.సాంబశివరావు రూ.10 వేలు, ఆర్.రాధాకృష్ణ రూ.10 వేలు అందించారు.

## ప్రణాళికలు అమలు...ఆందోళన వద్దు

- వరద బాధితులకు మంత్రి సవిత భరోసా



**అమరావతి సెప్టెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి):** వరద బాధితులను అన్ని విధాలా ఆదుకోడానికి సీఎం చంద్రబాబునాయుడు ప్రణాళికలు అమలు చేస్తున్నారని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత భరోస ఇచ్చారు. సోమవారం విజయవాడ నగరం 54, 55, 56 డివిజన్లలో పర్యటించారు. ముందుగా 54 డివిజన్ లో ని పంజా సెంటర్ మహబూబ్ సుభానీ స్ట్రీట్, గుల్లాం అబ్బాస్ స్ట్రీట్, వించిపేటలో నిత్యావసర సరుకుల కిట్లను మంత్రి పంపిణీ చేశారు. వరద బాధితులకు చంద్రబాబు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రేషన్ కార్డు లేకున్నా నిత్యావసర సరకులు అందజేస్తామన్నారు. వించిపేటలో ఉర్దూ పాఠశాలను మంత్రి పరిశీలించారు. ముందుగా అక్కడున్న వైద్య శిబిరాన్ని పరిశీలించి, ఏయే మందులు అందజేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. తొమ్మిది రోజులుగా అక్కడి వైద్య శిబిరంలో సేవలందిస్తున్న సచివాలయ హెల్త్ సెక్రటరీ వనిత జ్యోతిని మంత్రి అభినందించారు. అనంతరం స్కూల్లో తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులందరూ స్కూల్ కు హాజరైనట్లు ఉపాధ్యాయుడు రఘునాథ్ కృష్ణ వెల్లడించారు. ఫైరింజన్ సాయంతో పాఠశాలను శుభ్రం చేసినట్లు ఉపాధ్యాయుడు వెల్లడించారు. వైద్య శిబిరంలో ఆరోగ్య పరీక్షలకు వచ్చిన వారు... పిల్లల చదువులకు ఆటంకం కలగకుండా, యుద్ధ ప్రాతిపదికన పాఠశాలను పున:ప్రారంభించడంపై ఆనందం వ్యక్తంచేశారు. సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. అక్కడి నుంచి ఇస్లాం పేట సెంటర్ లో వెళ్లిన మంత్రి పారిశుధ్య పనులు పరిశీలించారు. త్వరితగతిన పారిశుధ్యం మెరుగుపర్చాలని, వీధుల్లో బ్లీచింగ్ చల్లాలని సూచించారు. 54, 55 డివిజన్లో ప్రజలకు అందుబాటులో ఉండేలా స్కూళ్లు, సచివాలయాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామని మంత్రి సవిత వెల్లడించారు. వీధుల్లో ఒకేసారి మూడు నాలుగు రేషన్ బండ్లుతో నిత్యావసర సరకులు పంపిణీ చేస్తున్నామన్నారు.

## భారీ వర్షాలతో తెలంగాణకు తీవ్ర నష్టం

- కూలిపోయిన, దెబ్బతిన్న వారికి ఇందిరమ్మ ఇండ్లు
- ప్రతి కుటుంబానికి రూ.16,500 ఆర్థిక సహాయం
- భారీ వర్షాలు, వరదలపై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం
- చివరి బాధితుని వరకు సహాయం అందిస్తాం
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాదు, సెప్టెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలంగాణ వ్యాప్తంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల ప్రభావంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచన మేరకు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అరవింద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్, వ్యవసాయ, పంచాయితీరాజ్, విద్యుత్, విద్యా, రోడ్లు, హౌసింగ్, ఇరిగేషన్ అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఆయా శాఖలకు సంబంధించి ఎంత నష్టం జరిగింది, ఎన్ని నిధులు కావల్సిన అంశాలపై పకడ్బంధీగా అంచనా వేయాలని సూచించారు. కేంద్రానికి పంపవలసిన నివేదికలలో పొందుపరచవలసిన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి తయారు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే వరద ప్రాంతాలలో ఎనుమరేషన్ కూడా పక్కాగా జరగాలని సూచించారు. ఆయా శాఖల పరంగా జరిగిన నష్టాన్ని ఈ సందర్భంగా అధికారులు మంత్రికి వివరించారు. భారీ వర్షాలు, వరదలకు రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని 33 జిల్లాలను వర్షాప్రభావిత జిల్లాలుగా ప్రకటించామని తెలిపారు. భారీ వర్షాల వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 33 మంది మృతి చెందారని ఇందులో ప్రధానంగా ఖమ్మంలో 6 మంది, కొత్తగూడెంలో 5 మంది, ములుగులో 4 మంది, కామారెడ్డిలో ముగ్గురు, వనపర్తిలో ముగ్గురు చనిపోయారని అధికారులు మంత్రికి వివరించారు.మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాన్ని కూడా అందచేయాలని అధికారులను మంత్రిగారు ఆదేశించారు.

**ఇండ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు:** ఇటీవల కురిసిన వర్షాలు, వరదల వల్ల రాష్ట్రవ్యాప్తంగా వేలాది ఇండ్లు పూర్తిగా పాక్షికంగా కూలిపోయాయి. వీటిని వెంటనే గుర్తించి బాధితులకు రూ. 5 లక్షల రూపాయలతో ఉచితంగా ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లను ఆదేశించారు. ఇందుకు సంబంధించి ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని సూచించారు.

**ప్రతి కుటుంబానికి రూ. 16,500:** వర్షాలలో దెబ్బతిన్న ప్రతి ఇంటికీ రూ.16,500 చొప్పున సహాయం అందిస్తున్నామని తెలిపారు. ఎలాంటి అవినీతి, అక్రమాలకు ఆస్కారం లేకుండా వరద సహాయం పూర్తిగా ఆన్లైన్ ద్వారానే బాధితుల అక్కౌంట్లోకి జమ చేస్తున్నామని వెల్లడించారు. వరద సమయంలో గౌరవ ముఖ్యమంత్రిగారు వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించినప్పుడు కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించారని, అయితే జరిగిన నష్టాన్ని చూసి మానవతా ధృక్పథంతో రూ.16,500 కి పెంచినట్టు వెల్లడించారు. ఈ సహాయాన్ని ఈరోజు నుంచే బాధితులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**ఎకరానికి రూ.10 వేల ఆర్థిక సహాయం:** రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ శాఖ ప్రాథమిక అంచనాల ప్రకారం లక్షలాది ఎకరాల పంట నష్టం వాటిల్లినట్లు అధికారులు మంత్రిగారికి తెలిపారు. వరద ముప్పుకు గురైన ప్రతి ఎకరానికి రూ.పదివేల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. మైన్స్ కు సంబంధించి వ్యర్థాలను ప్రభుత్వ భూముల్లో పోయడం వల్లనే సూర్యపేట, పాలేరుకు భారీగా నష్టం జరిగింది. ఆ వ్యర్థాలతో వరద నీరు పోవడానికి వీలు లేకుండా పోయింది. జరిగిన నష్టాన్ని ఆ ఏజెన్సీల నుంచే వసూలు చేయాలని మైనింగ్ అధికారులను ఆదేశించారు. రెండు ఏజెన్సీలు 18 లక్షల క్యూబిక్ మీటర్ల వ్యర్థాలను పోశారని అధికారులు వివరించారు.

## నందిగం సురేష్‌ను పరామర్శించనున్న వైయస్ జగన్

ఈనెల 11న, గుంటూరు వెళ్లనున్న వైయస్సార్‌సీపీ అధినేత

**తాడేపల్లి:సెప్టెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అక్రమ కేసులో అరెస్టయిన మాజీ లోక్‌సభ సభ్యుడు నందిగం సురేష్‌ను, వైయస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పరామర్శించనున్నారు. 11వ తేదీ, బుధవారం ఉదయం 11 గం.కు ఆయన గుంటూరు జైలుకు వెళ్లి నందిగం సురేష్‌ను కలుసుకుంటారు. టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత యథేచ్ఛగా వైయస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులు, అక్రమ కేసులను కొనసాగిస్తోంది. చట్టాన్ని ఉల్లంఘించి మరీ అరెస్టు చేస్తోంది. దీంట్లో భాగంగా నందిగం సురేష్‌ను కూడా అరెస్టు చేశారు. మూడేళ్ల క్రితం అప్పటి సీఎం జగన్‌పై టీడీపీ అధికార ప్రతినిధి పట్టాభి తీవ్ర పదజాలంతో దూషణల నేపథ్యంలో.. ఆనాడు టీడీపీ కార్యాలయం వద్ద చోటు చేసుకున్న ఘటనల కేసులో ఉద్దేశపూర్వకంగా కొందరు వైయస్సార్‌సీపీ నాయకులను ఇరికించారు. వారిపై తప్పుడు కేసులు బనాయించారు. మూడేళ్ల క్రితం ఈ ఘటన జరిగినా, ఉద్దేశపూర్వకంగా కొంతమందిని సాక్షులతో స్టేట్‌మెంట్లు తీసుకుని, నందిగం సురేష్‌తో పాటు, మరికొందరు నాయకుల్ని కూటమి ప్రభుత్వం ముద్దాయిలుగా చేసింది. నేరం జరిగిన తర్వాత 60 %-%70 రోజులు దాటాక సాక్షిని విచారిస్తే చెల్లదు.. అని సుప్రీంకోర్టు చెప్పినప్పటికీ దాన్ని ఉల్లంఘించి వారందరినీ నిందితుల్ని చేశారు.

## వైసీపీ నాయకులకు బిగిస్తున్న ఉచ్చు, నీచ రాజకీయాలు, వదిలేదిలేదు-నిమ్మల

**అమరావతి, సెప్టెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సోమవారం విజయవాడలో విలేకరులతో మాట్లాడిన మంత్రి నిమ్మల రామానాయుడు పోలీసులు కూడా ఇదే మాట చెబుతున్నారని అన్నారు. రాజకీయాలు చెయ్యడానికి ఇది సమయం కాదని కొంచెం కూడా ఆలోచించకుండా వరదలు వచ్చిన సమయంలో ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావాలనే ఉద్దేశంతో వైసీపీకి చెందిన ఉషాద్రి, రామ్మోహన్ తదితరులు ప్రకాశం బ్యారేజ్ గేట్లను దెబ్బ తియ్యడానికి ఐదు పెద్దపెద్ద బోట్లు ప్రకాశం బ్యారేజ్ లోకి వదిలేశారని మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు.సుమారు 40, 50 టన్నుల ఉన్న ఐదు బోట్లను వైసీపీ మద్దతుదారులు ప్రకాశం బ్యారేజ్ లోకి వదిలేశారని మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. ప్రకాశం బ్యారేజ్ లోకి వెళ్లిన ఆ బోట్లలో మూడు బోట్లు యజమాని వైసీపీ నాయకుడు ఉషాద్రి అని పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో వెలుగు చూసిందని, బోట్ల రిజిస్ట్రేషన్ నెంబర్ల ఆధారంగా పోలీసులు ఆ బోట్లు ఉషాద్రివి అని తేల్చేశారని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.పెద్దపెద్ద బోట్లు ప్రకాశం బ్యారేజ్ లోని 67, 68, 70 గేట్లను దాటి కౌంటర్ వెయిట్లను బలంగా డీకొట్టాయని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ప్రకాశం బ్యారేజ్ గేట్లను డీకొట్టిన బోట్ల యజమానులు రామ్మోహన్, ఉషాద్రి బాపట్ల వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేష్, వైసీపీ ఎమ్మెల్సీ తలశిల రఘురామ్ కు చాలా సన్నిహితులు అని పోలీసులు ప్రాథమిక దర్యాప్తులో వెలుగు చూసిందని మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు.

## వరద బాధితులకు కొండంత అండగా నిలిచిన మంత్రి పార్థసారథి



**అమరావతి సెప్టెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి):** నిత్యం ప్రజల్లో ఉంటూ, నిర్విరామంగా సహాయక చర్యలు చేపడుతున్న మంత్రి కొలుసు పార్థసారధి, అధికార యంత్రాంగం సమన్వయంతో భారీ వర్షాలకు నష్టాలను నివారించగలిగారు.గత పది రోజులనుండి నిత్యం ప్రజల్లో ఉంటూ నిరంతరాయంగా రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి పర్యటిస్తూ వరదలలో సర్వం కోల్పోయిన బాధితులకు కొండంత అండగా నిలిచారు. అటు ప్రభుత్వ యంత్రాంగాన్ని ఇటు ప్రవేటు వ్యక్తులను స్వచ్ఛంధ సంస్థలను సమన్వయం చేస్తూ నిర్విరామంగా సహాయక చర్యలు చేపడుతున్న మంత్రి, సింగ్ నగర్, కృష్ణ లంక ముంపు ఏరియాల్లో నిరంతరం పర్యటిస్తూ వరద బాధితులకు కావలిసిన నిత్యవసర సరుకులు భోజన సదుపాయాలు త్రాగునీరు, మందులు ఇతర నిత్యవసర సరుకులు, అత్యవసర సేవలు మంత్రి ఇప్పించారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని నిరంతరం సమయెత్తపర్చి, నిరంతర పర్యవేక్షణ చేస్తూ ప్రజలయొక్క అత్యవసర సేవలు దగ్గరుండి అందిస్తున్న మంత్రి ఇప్పటికే మంత్రి పిలుపుతో స్వచ్ఛంధ సంస్థలు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ధన సహాయం మరియు నిత్యవసర సరుకుల సహాయం అందించారు. కృష్ణ లంకలో పర్యటిస్తూ ప్రతీ ఒక్కొక్కరిని పలకరిస్తూ వారి యోగక్షేమాలు తెలుసుకుంటూ తక్షణ చర్యలు మంత్రి కొలుసు పార్ధసారధి చేపట్టి, వరద భాధితులలో ధైర్యాన్ని నెలకొల్పారు.



## ఏం.పి. అనిల్ కుమార్ యాదవ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బి.సి నేత భేరి



**హైదరాబాద్ సెప్టెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాజ్యసభ సభ్యులు మందాడి అనిల్ కుమార్ యాదవ్ కి జై బీసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భేరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బీసీలకు సముచిత స్థానం కల్పించాలని అన్నారు. కులాలను జరిపి దామాషా పద్ధతిన రిజర్వేషన్ కల్పించాలని, స్థానిక ఎలక్షన్స్ లో బీసీలకు అవకాశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం తరపున మీరు లోక్ సభ లో మాట్లాడి తొందరగా బీసీ కులాలకు దామాషా పద్ధతుల రిజర్వేషన్ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అందేలా కుమార్ యాదవ్, బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## హైడ్రా పేరుతో పేద ప్రజలను భయపడితే ఉపేక్షించం

-పేద ప్రజల ఇళ్లను ప్రభుత్వం కూల్చదు..

-కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్..



**జవహార్ నగర్, సెప్టెంబర్,09:(వార్తా ప్రభ)** హైడ్రా పేరుతో పేద ప్రజలను భయాందోళనకు గురి చేస్తూ, ఆర్థిక రాజకీయంగా పబ్బం గడుపుకోవాలని చూస్తున్నా దుర్మార్గులను ఉపేక్షించబోమని జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ సోమవారం ఓ ప్రకటనలో హెచ్చరించారు. జవహర్ నగర్ కార్పొరేషన్ అంబేద్కర్ నగర్ లో పేదల గూడు నుకూల్చి నిరాశ్రయులను చేస్తుందని, కొంతమంది పనిగట్టుకుని చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని శ్రీకాంత్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన బ్రహ్మాండంగా కొనసాగిస్తుందని, పేదలను ఆసరాగా చేసుకుని సొమ్ము చేసుకోవాలని చేస్తున్న వారిని వదిలిపెట్టబోమని తెలిపారు పేద ప్రజలు మాయగాల్ల కుచ్చులో పడి ఆర్థికంగా మోసపోవద్దని పేర్కొన్నారు.

## ప్రకాశం బ్యారేజీ గేట్ల మరమ్మతులు పూర్తి

**విజయవాడ: ,సెప్టెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రకాశం బ్యారేజీ వద్ద గేట్ల మరమ్మతు పనులు పూర్తయ్యాయి. దెబ్బతిన్న 67, 69, 70 గేట్ల వద్ద స్టీల్‌తో తయారు చేసిన భారీ కౌంటర్ వెయిట్లను ఇంజినీర్లు ఏర్పాటు చేశారు. నిపుణుడు కన్నయ్యనాయుడు మార్గదర్శనంలో కేవలం 5 రోజుల్లోపే మూడు గేట్ల వద్ద కౌంటర్ వెయిట్లను ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. బెకెమ్ ఇన్‌ఫ్రా సంస్థ గేట్ల మరమ్మతులు చేపట్టింది. మార్గదర్శనం చేసిన కన్నయ్యనాయుడిని ఇంజినీర్లు సన్మానించారు.

## శ్రీ వినాయకునికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన కేయం. ప్రతాప్

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 9 (వార్తాప్రభ)** : శ్రీ వినాయక చవితి సందర్భంగా, 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి



ఆలయ ఆవరణంలో శ్రీ రామాంజనేయ యువజన సంఘం వారు ఏర్పాటు చేసిన వినాయక మండపానికి ఆదివారం ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం.ప్రతాప్ కుటుంబ సమేతంగా విచ్చేసి, శ్రీ విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ప్రతాప్ మాట్లాడుతూ, పూర్వం నుంచి మన పెద్దలు, మనం ఎటువంటి కార్యక్రమం మొదలు పెట్టాలన్న ముందుగా శ్రీ విఘ్నేశ్వరుని పూజిస్తామని. ఆయన ఆశీర్వాదం ఉంటే అన్ని పనులు సక్రమంగా కొనసాగుతాయన్నారు. శ్రీ వినాయక స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని భగవంతుని వేడుకున్నాని తెలిపారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు శ్రీ వినాయక చవితి శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామాంజనేయ యువజన సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజలకు సంజీవని కృష్ణా మిల్క్ యూనియన్ కీ తప్పని వరద ముప్పు

కృష్ణా మిల్క్ యూనియన్ కి శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి రూ 11 లక్షలు విరాళం



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**చిన్నారులకు,రోగులకు, వృద్ధులకు సంజీవనిలా ఇంతకాలం సేవలను అందించిన విజయవాడలోని కృష్ణా మిల్క్ యూనియన్ కూడా వరద బాధితుల జాబితాలోకి రావడం చరిత్రలోనే కనీవినీ ఎరుగని ఉపద్రవమే.... అలాంటి మిల్క్ యూనియన్ కూడా సుమారు రూ 70 కోట్ల ఆస్తినష్టం జరిగిందనేది కృష్ణా మిల్క్ యూనియన్ పాలకవర్గ సభ్యుల ప్రాథమిక అంచనా...మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు ఎంతో ముందు చూపుతో కేసరపల్లి వద్ద వీరవల్లి గ్రామంలో కొత్త యూనిట్ ప్రారంభించడంతో మిల్క్ ఫ్యాక్టరీలో పాల ఉత్పత్తులు తయారు చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లోకృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు కి చిన జీయ్యర్ స్వామి స్వయంగా ఫోన్ చేసిఇటీవల వచ్చిన తుపాన్ వరదల వల్ల కృష్ణా మిల్క్ యూనియన్, విజయవాడఫ్యాక్టరీకి జరిగిన నష్టం గురించి అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగాముంపునకు గురై అపార నష్టం వాటిల్లినఫ్యాక్టరీని పునరుద్ధరించు నిమిత్తంజీయర్ స్వామి వారు రూ 11 లక్షలనువిరాళంగా ప్రకటించి, విజయవాడఫ్యాక్టరీ నందు కార్యకలాపాలుఅతిత్వరలో పునః ప్రారంభించాలనిఆకాంక్షించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపుకు కృషిచేస్తాం-ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 9 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ సుభాష్ నగర్ డివిజన్ రాంరెడ్డి నగర్ లో గ్లాండ్ ఫార్మా లిమిటెడ్ ఎండి శ్రీనివాస్ సాదు, మేనేజింగ్ ట్రస్ట్ కె. రఘురామన్ సహాయ సహకారాలతో సుమారు 2.00 కోట్ల రూపాయల నిధులతో నిర్మించిన "మండల ప్రాథమిక పాఠశాల" ను సోమవారం ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ప్రారంభించారు. ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ చదువుతోనే మనలోని అజ్ఞానం తొలగినపుడే విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, ఎంఈవో హరిశ్చంద్ర, హెడ్ మాస్టర్ కృపాకర్, ఎంఆర్పి రమేష్, నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, దుర్గా రావు, రామ్ రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వామన్ గుప్తా, కోశాధికారి గోవింద్, పాస్టర్ సత్యనారాయణ, రాజు, శ్రీనివాస్, సీడీ రాజు, బాబు, షేక్ రాజు, చంద్ర మౌళి తదితరులు పాల్గొన్నారు.



నందిగామ నియోజకవర్గ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య ని రూరల్ సిఐ చౌహాన్, ఎస్సై రాజు, వీరులపాడు ఎస్సై అనిల్ , చందర్లపాడు ఎస్సై దుర్గా మల్లేశ్వర రావు లు సోమవారం నాడు కాకాని నగర్ వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది **-,వార్తా ప్రభ, వీరులపాడు**

## వరద ప్రభావిత 66 సచివాలయంలో పూర్తయిన 100% పారిశుధ్య నిర్వహణ

■ అతి త్వరలో వరద ప్రభావితమైన మిగిలిన సచివాలయాల్లో కూడా 100% పారిశుధ్య నిర్వహణ పూర్తి చేస్తాం ■ విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 9 (వార్తా ప్రభ ప్రతినిధి)**వరద ప్రభావితమైన 149 సచివాలయాల్లో, సోమవారం సాయంత్రం నాలుగు గంటల వరకు 66 సచివాలయాల్లో పూర్తిగా 100% పారిశుధ్య నిర్వహణ జరిగిందని, పురపాలక మరియు పట్టాభివృద్ధి శాఖ నుండి 32 ఐఏఎస్ ఆఫీసర్లు వార్డ్ స్పెషల్ ఆఫీసర్లుగా 149 ఆఫీసర్లు వార్డ్ సచివాలయ స్పెషల్ ఆఫీసర్లుగా, 62 పారిశుద్ధ్య నోడల్ ఆఫీసర్లు, 950 శానిటేషన్ సూపర్వైజర్లు, 6830 పారిశుధ్య కార్మికులతో ప్రతిరోజు వరద ప్రభావిత ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణ శరవేగంగా



జరుగుతుందని కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సోమవారం ఉదయం వరద ప్రభావిత ప్రాంతాలైన ఒకటవ డివిజన్లోని గుణదల ఇన్నర్ రింగ్ రోడ్, 64వ డివిజన్లోని కండ్రిక జంక్షన్ నందు పర్యటించి వరద ప్రభావిత ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుధ్య నిర్వహణ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాలలో 234 త్రాగునీటి టాంకర్లతో ప్రజలకు సురక్షితమైన త్రాగునీటిని సరఫరా చేస్తున్నారని, పారిశుధ్య నిర్వహణకై 154 ట్రాక్టర్లు, 100 టిప్పర్లు, 59 జెసిబీలు, 14 బాబ్ కాట్లు, 10 డోజర్లు, ఆరు ప్రోక్ లైనర్లు, రెండు క్రేన్లు, 25 కంపెక్టర్లతో మొత్తం 370 వాహనాలతో పారిశుధ్య నిర్వహణ జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు వరద ప్రభావిత ప్రాంతాలలో బురద పేరుకుపోయి ప్రజలు ఇబ్బంది పడుతుంటారు కాబట్టి వాళ్లకు ఆ సమస్యను దూరం చేసేందుకు 110 ఫైర్ ఇంజన్ తో 30545 ఇళ్లను ఫైర్ గన్స్ తో శుభ్రపరిచారని, లోతట్టు ప్రాంతాలలో ఉన్న వరద నీరును బయటకు తీయడానికి 238 డి వాటరింగ్ పంపులు నిత్యం పనిచేస్తున్నాయన్నారు. వరద ప్రభావిత ప్రాంతాలలో 458 కిలోమీటర్ల రోడ్లలో దాదాపు 90 శాతం రోడ్లను శుభ్రపరిచారని, 574 మెట్రిక్ టన్నుల వ్యర్థాలను తీశారని, ప్రజలు అనారోగ్య పాలు కాకుండా ప్రతిరోజు బ్లీచింగ్ పౌడర్ డ్రోన్ల ద్వారా, పారిశుద్ధ్య కార్మికుల ద్వారా చేస్తున్నారని 88.62 మెట్రిక్ టన్నుల బ్లీచింగ్ పౌడర్ వేశారన్నారు.ప్రతిరోజు డ్రైన్లను డీసిల్టింగ్ చేస్తున్నారని ఇప్పటివరకు 534 కిలోమీటర్లలో 421 కిలోమీటర్లు డీసిల్టింగ్ చేశారని అన్నారు. నిల్వ ఉన్న వరద నీళ్లలో 20 డ్రోన్ల సహాయంతో బయో ఎంజీమ్, మలేరియా లార్వాసైడ్ ఆయిల్ ప్రతిరోజు స్ప్రే చేస్తున్నారన్నారు.

## విద్యార్థుల అభివృద్ధి, లక్ష్యసాధనలో గురువులతోపాటు తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకం- ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 9 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ సూరారం డివిజన్ లోని నార్త్ సిటీ హై స్కూల్ నందు ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులను ప్రధానం చేసే కార్యక్రమానికి సోమవారం ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తింపబడిన ఉపాధ్యాయులను సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక విద్యార్థి అభివృద్ధి, లక్ష్యసాధనలో గురువులతోపాటు తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని, విద్యార్థులు మంచి నడవడికతో ఉన్నత లక్ష్యాలను సాధిస్తే అదే మనము గురువులకు ఇచ్చే గురుదక్షిణ అవుతుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే ని నిర్వాహకులు శాలువా, మెమొంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, నార్త్ సిటీ స్కూల్ కరస్పాండెంట్ వెంకటేష్, ప్రిన్సిపల్ రమాదేవి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## అంధుల ఆశ్రమానికి తలాటం ఆర్థిక సాయం

**కాకినాడ సెప్టెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శిగా సానా సతీష్ బాబు



బాధ్యతలు స్వీకరించి సందర్భం పురస్కరించుకుని హరీష్ స్పోర్ట్స్ అధినేత తలాటం హరీష్ ప్రభుత్వ అంధుల ఆశ్రమంలో అన్నదానానికి ఆర్థిక సాయం అందించినట్లు ట్రస్టు సభ్యులు జనపరెడ్డి సుబ్బారావు తెలిపారు. కాకినాడ సాంబమూర్తి నగర్లో గల ప్రభుత్వ అంధుల ఆశ్రమంలో శ్రీ గణపతి నవరాత్రి మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ఈసందర్భంగా ఏర్పాటైన అన్నదాన కార్యక్రమానికి ఆశ్రమం సభ్యుడు గణపతి అధ్యక్షత వహించగా సానా సతీష్ బాబు ఫౌండేషన్ సభ్యుడు జనపరెడ్డి సుబ్బారావు, కాకినాడ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మంగా వెంకట శివ రామకృష్ణ,హరీష్ స్పోర్ట్స్ శ్రీనులు పాల్గొని అన్న దాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. లడ్డు పాటలో రూ. 8వేల 800కు ఆశ్రమంలో ఉంటున్న నాని ప్రసాద్ కైవసం చేసుకున్నారు. ఈకార్యక్రమంలో ఆశ్రమం సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## నవోదయ 6వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

కృష్ణాపురం జవహర్ నవోదయ ప్రిన్సిపల్ ఇంచార్జి పి. శ్రీనివాసరావు



**నెల్లూరు, సెప్టెంబర్ 09 (వార్తాప్రభ)** జిల్లాలో మర్రిపాడు మండలంలోని కృష్ణాపురం జవహర్ నవోదయ విద్యాలయంలో 2025-26 విద్యా సంవత్సరంలో ఆరవ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇన్చార్జి ప్రిన్సిపల్ పి.శ్రీనివాసరావు తెలిపారు.దరఖాస్తులు పంపే విద్యార్థులు 01-05-2013 నుంచి 31-07- 2015 మధ్య పుట్టిన వారి ఉండాలన్నారు.ప్రభుత్వ పాఠశాలలో లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో చదివి ఉండాలన్నారు. ఈనెల 16వ తేదీ లోపల దరఖాస్తులు కేవలం ఆన్లైన్ ద్వారా మాత్రమే స్వీకరిస్తామని ఆన్లైన్లో పంపే వీలు లేకుంటే విద్యాలయంలో సమర్పించవచ్చునని తెలిపారు.దరఖాస్తులు పంపేందుకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు.ఎస్సీ, ఎస్టీ బీసీ వర్గాలకు సీట్లు కేటాయింపు ఉంటుందన్నారు. ఆరవ తరగతిలో ప్రవేశానికి అర్హత లభిస్తే విద్యార్థినుల జనన ధ్రువీకరణ పత్రం విద్యాలయ కార్యాలయాల్లో అందజేయాలన్నారు.ప్రవేశ పరీక్ష 2025 జనవరి 18న నిర్వహిస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు జవహర్ నవోదయ విద్యాలయాన్ని సంప్రదించాలని ప్రిన్సిపల్ పేర్కొన్నారు.



## అదనపు కమిషనర్గా టికె.సుధాకర్ బాధ్యతల స్వీకరణ

**కాకినాడ సెప్టెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కాకినాడ నగరపాలక సంస్థ లోని అన్ని శాఖల అధికారులతో కలిసి నగరాభివృద్ధికి కృషి చేస్తానని అదనపు కమిషనర్ టికె.సుధాకర్ అన్నారు.కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్గా టికె.సుధాకర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో కాకినాడ నగరపాలక సంస్థ కార్యదర్శిగాను పని చేశారు.

## వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజ లో పాల్గొన్న సీఐ ముత్తు,ఎస్సై దీక్షిత



**కూకట్ పల్లి,సెప్టెంబర్9(వార్తాప్రభ):**వివేకనంద నగర్ డివిజన్ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ గణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం కు ముఖ్య అతిథులు కూకట్ పల్లి సీఐ కొత్తపల్లి ముత్తు, ఎస్సైలు దీక్షిత, రామకృష్ణ పాల్గొని వినాయకుడికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ ముత్తు మాట్లాడుతూ వినాయకుని పండుగను అందరూ కలిసి మెలిసి బ్రహ్మాండంగా నిర్వహించుకుంటున్న కాలనీవాసులకు కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. అనంతరం అధ్యక్షులు జనంపల్లి పురందరెడ్డి మాట్లాడుతూ పోలీసు అధికారులు ఎల్లప్పుడూ విధి నిర్వహణలో భాగంగా ఒత్తిడితో ఉండే పోలీసులు వినాయకుడి పూజలు చేయడం వల్ల మానసిక ప్రశాంతత ఉంటుందన్నారు. పురంధర్ రెడ్డి పోలీసు అధికారులకు సన్మాన కార్యక్రమం నిర్వహించి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కమిటీ సభ్యులు జి. ప్రసాద్,డాక్టర్ వంశీ,సుధాకర్, చంగల్రెడ్డి,వెంకటేశ్వరరావు, నాగేందర్ రెడ్డి,శ్రీనివాసరావు,వజ్ర శేఖర్ రెడ్డి,భార్గవ్,నందు,సాయి, రిత్విక్,కృష్ణమూర్తి,తదితరులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది.

## ఘనంగా గణేష్ విగ్రహ ప్రతిష్ఠ, పూజా కార్యక్రమాలు



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 9 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గ మియాపూర్ డివిజన్ పరిధిలోని ఆర్.బి.ఆర్ అపార్ట్మెంట్స్ శ్రీ సత్య కళ్యాణ్ రెండవ బ్లాక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక మండపాన్ని ఏర్పాటు చేశారు. వినాయక చవితి సందర్భంగా శనివారం వినాయకుడిని ఘనంగా ప్రతిష్ఠించారు. అనంతరం ఘనంగా పూజలు నిర్వహించి నవరాత్రుల ఉత్సవాలు ప్రారంభించారు. ప్రతి ఏటా అపార్ట్మెంట్ లో అంతటికి ఒకే వినాయకుడి ప్రతిమను ఏర్పాటు చేసి,ఘనంగా నవరాత్రోత్సవాలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ యేడు కూడా గతంలోగానే నవరాత్రోత్సవాల్లో ప్రత్యేక పూజలు,అన్నదాన కార్యక్రమాలను నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అపార్ట్మెంట్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు పాలప్యాకెట్లు పంపిణీ చేసిన అప్పికట్ల జవహర్



**విజయవాడ పశ్చిమ, సెప్టెంబర్ 9:(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని46 వ డివిజన్ లోయునైటెడ్ క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ఇండియా రాష్ట్ర అధ్యక్షులు అప్పిక ట్ల జవహర్ చేతులు మీదుగా వరద బాధితులకు పాల ప్యాకేట్లు పంపిణీ చేశారు. నగరంలో వరద బాధితులకు విజయవాడ ఎమ్ పి కేశినేని శివనాధ్ (చిన్ని) ఎన్డీయేకూటమి పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి అందిస్తున్న సహాయక చర్యలు, సేవలకు అప్పికట్ల జవహర్కృతజ్ఞతలు తెలిపారు. కాగా ఈ కార్యక్రమంలో అప్పికట్ల జవహర్ తో పాటుగా తెదేపా బీజేపీ పార్టీల నాయకులు వంగూరి కళ్యాణ్,వంగూరి చంటి, ఎస్ కే సాధికే,ఎస్ కే తహేరా తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ ఎమ్ పి కేశినేని శివనాధ్ (చిన్ని)కి శుభాకాంక్షలు

దళిత రత్న పరిశపోగు రాజేష్

**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ ముద్దుబిడ్డ ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నిరంతరం



ప్రజాసేవ ధ్యేయంగా బుడమేరు వరద ప్రాంతాల్లో పర్యటిస్తూ వరద బాధితులకు సహాయ సహకారాలు అందిస్తున్న విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని) ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులుగా. ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎస్సీ సెల్. మరియు కుల వివక్ష వ్యతిరేక ప్రచార చైతన్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు దళితరత్న పరిశపోగు రాజేష్ చిన్ని ని బొకే ఇచ్చి ఆశుభాకాంక్షలు తెలిపారు.

# 38 పంచాయతీలకు చెక్కుల పంపిణీ

## బాధితులకు అండగా నిలబడిన ఎన్డీఏ నాయకులను అభినందించిన ఎమ్మెల్యే సౌమ్య

## -సేవా దృక్పథకు నిలువెత్తు రూపం పవన్ కళ్యాణ- తంబళ్లపల్లి రమాదేవి



**నందిగామ సెప్టెంబర్ 9 (వార్త ప్రభ):** – ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నియోజకవర్గంలో దెబ్బతిన్న 38 గ్రామపంచాయతీలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రకటించిన ఒక్కొక్క పంచాయతీకి లక్ష రూపాయలు చెక్కును శాసనసభ్యులు తంగిరాల సౌమ్య,జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ తంబళ్లపల్లి రమాదేవి,జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోట వీరబాబులు ఆయా గ్రామపంచాయతీల సెక్రటరీ, సర్పంచులకు అందజేశారు. సోమవారం స్థానిక కమ్మ కళ్యాణ మండపంలో జరిగిన ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ వరద ప్రభావం వలన సంభవించిన విపత్కర పరిస్థితులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో ధైర్యంగా ఎదుర్కొన్న కూటమి నాయకులను ఆమె సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తొర్లికొండ సీతారామయ్య మాజీ జెడ్పిటిసి సభ్యులు యార్లగడ్డ ప్రసాద్ తదితర ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా మేమున్నాం సేవా సంస్థ



**పెడన సెప్టెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పట్టణం పరిసర ప్రాంతాల ప్రజలకు ఆపన్న హస్తం అందిస్తున్న మేమున్నాం సేవా సంస్థ ఫౌండర్ అండ్ ఛైర్మన్ శ్రీనివాస్ వీణం ఆధ్వర్యంలో ప్రముఖ న్యాయవాది లోకేష్ ధర్మపత్ని న్యాయవాది అనూష పుట్టిన రోజు సందర్భంగా కొంత మంది పేదలకు కొన్ని కుటుంబాలకు నెల రోజులకు సరిపడ నిత్యవసర పచారీ సరుకులను సోమవారం అందిచడం జరిగింది.మేమున్నాం సేవా కిట్లు 25 కుటుంబాలకు పట్టణం లోని వివిధ వార్డులలోని ముస్లిం చేనేత కార్మికులకి అందించడం జరిగింది.క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న మేడక యాత్రావతి మందులఖర్చు కోసం 1000 ల నగదు మరియు రెండు నెలలకు సరిపడ పచారీ సరుకులు వారి ఇంటివద్దకు వెళ్లి అందించడం జరిగిందిలోకేష్ మాట్లాడుతూ ఎంతో మంది అభాగ్యులకు మా శక్తి మేరకు నిత్యవసర పచారీ సరుకులు అందించడం మాకు చాలా సంతోషాన్ని కలిగించిందనీ ప్రత్యక్షంగా మేము వారికి సహాయం అందించడం నూతన అనుభూతి కలిగింది అని సహాయం అందుకున్న వారు మమ్మల్ని ఆశీర్వదించడం మాకు కొండంత అండగా అనిపించింది అని సంతోషాన్ని వ్యక్తం చేశారు.... పట్టణం మొత్తం కలియ తిరిగిన మాకు లబ్దిదారులకు సహాయం అందించినందుకు ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో మాకు సహకరించిన మేమున్నాం నిత్యవసర పచారీ సరుకులు అందించినందుకు కృతజ్ఞతలు తెలుపడం విశేషం ఈ కార్యక్రమానికి సంస్థ సభ్యులు లోకేష్ అనూష ఖలీల్ భాషా మేడక కిషోర్ ,నల్ల సాయిబాబు భట్ట అమృతరావు వీణం నరసింహ రావు హనీఫ్ ఖాన్ గారు మరియు మిత్రులు శ్రేయోభిలాషులు బంధువులు స్నేహితులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు.

# గణనాధుని చల్లని ఆశీస్సులతో నవ్యాంధ్ర అభివృద్ధి పథంలో ప్రయాణించాలి - మంత్రి పార్థసారధి



**నూజివీడు, సెప్టెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గణనాథుని చల్లని ఆశీస్సులతో సకలవిఘ్నాలు కలిగి నవ్యాంధ్ర అభివృద్ధి బాటలో పయనించాలని రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌరసంబంధం శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆకాంక్షించారు. నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గణేశ చతుర్థి అనంతరం గణేశ విగ్రహ నిమగ్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ గణేష్ ని చల్లని ఆశీస్సులతో నవ్యాంధ్రకు సకల విజ్ఞానం తొలుగుతాయన్నారు,కథ గణేష్ లడ్డూను నూజివీడు పట్టణానికి చెందిన లలిత జువెలర్స్ అధినేత అచ్చేశ్వరావు 27 వేలకు పాడుకోక సదరు 27 వేల నగదును సీఎం రిలీఫ్ ఫండ్ కు పంపిస్తూ మంత్రి పార్థ సారథి నిర్ణయం తీసుకున్నారు.ఈ సందర్భంగా విజయవాడ వరద బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద నూజివీడు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు 2 లక్షల రూపాయల చెక్కును విరాళంగా అందించడం జరిగింది.సీఎం రిలీఫ్ ఫండ్ కు 50 వేల రూపాయలు విరాళం గా నూజివీడు పట్టణం 2 వార్డు వెలమపేటకు చెందిన 50 సంఘాల డ్వాక్రా గ్రూపు సభ్యులు అందించడం జరిగింది. నూజివీడు ట్రిపుల్ ఐటీ రంగారావు 10 వేల రూపాయలు చెక్కును విరాళంగా అందజేశారు.

# విరిగిపడ్డ కొండచరియలు.. శిథిలాల కింద పలువురు

**అల్లూరి, సెప్టెంబర్ 9(వార్తాప్రభ):** భారీ వర్షాలకు అల్లూరి జిల్లా జి.కె.వీధి(మ) చట్రాయిపల్లి వద్ద కొండచరియలు విరిగిపడ్డాయి. వీటి కింద నలుగురు ఉన్నట్లు గిరిజనులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# అక్రమపాలన లో చంద్రబాబు అరెస్టుకు ఏడాది

## నేడు ఆదర్శ కూటమి పాలన కొనసాగుతోంది - టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్



**తిరుపతి :సెప్టెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఐదేళ్ల వైసిపి రాక్షస పాలన చివరిలో చంద్రబాబును అక్రమ అరెస్ట్ చేసి ఏడాది పూర్తయిందని తిరుపతి పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు మాజీ తుడా చైర్మన్ నరసింహ యాదవ్ గత చేదు అనుభవాన్ని గుర్తు చేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరులు సమావేశంలో సోమవారం ఆయన మాట్లాడుతూ వైకాపా కుట్ర రాజకీయ పాలనను రాష్ట్ర ఓటరు ప్రజానీకం అంతం చేసేందుకు నడుం బిగించి ఓడించి సాగనంపారని గతాన్ని గుర్తు చేశారు. ప్రజలు కోరే ఆదర్శవంతమైన పాలనను నేడు కూటమి పాలన అందిస్తున్నదని కొనియాడారు. చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం ధ్యేయంగా పాలన చేశారు. నీతి, నిజాయితీ, చట్టబద్ధత, పారదర్శకత చంద్రబాబు ప్రత్యేకత. అందుచేతనే చంద్రబాబును అక్రమ అరెస్టు చేస్తే వర్గాలకు అతీతంగా రాష్ట్ర ప్రజలందరు ఖండించారు.ఏ తప్పు చేయకపోయినా, అవినీతికి పాల్పడినట్లు ఎటువంటి ఆధారం లేకపోయినా జగన్ రెడ్డి అక్రమంగా అరెస్టు చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారన్నారు. వైసీపీ అవినీతి, అరాచకాలకు, అక్రమ అరెస్టులకు నిరసనగా తెలుగు ప్రజలు చరిత్రలో నిలిచిపోయేలా వైసీపీని 11 సీట్లకే పరిమితం చేస్తూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో తీర్పు ఇచ్చారన్నారు. నీతి, నిజాయితీ, చట్టబద్ధతకు పెద్దపీట వేసే చంద్రబాబు వ్యక్తిత్వానికి మరోసారి సమున్నతంగా తలెత్తుకుని నిలబడేలా తెలుగు ప్రజలు చారిత్రాత్మక తీర్పు ఇచ్చారన్నారు. విజయవాడ వరద బీభత్సంలో చేసిన వైకాపా కుట్రలను విమర్శించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆర్ సి మునికృష్ణ, తిరుపతి పార్లమెంట్ కార్యాలయం కార్యదర్శి చేజర్ల మనోహరా చారి, పార్లమెంట్ కార్యదర్శులు ముని రామయ్య ,చెంబకూరు రాజయ్య ,పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ చింతాచంగయ్య ,నాయకులు రామచంద్రయ్య, గంధం బాబు, రామచంద్రాచారి తదితరులు పాల్గొన్నారు.

# వీరమాచినేని బుజ్జి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక చవితి సంబరాలు



**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 9(వార్తాప్రభ)** వీరమాచినేని బుజ్జీ కమిటీ ఆధ్వర్యం లో వేలేరు రోడ్ లోని సిఐ ఆఫీసు దగ్గర వినాయకుని విగ్రహం ఏర్పాటు చేయటం జరిగింది. పూజారి సురేష్ ఆధ్వర్యంలో గొట్టిపాటి నాగ ప్రసాద్, సత్యాంజలి దంపతులు పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పోలిమెట్ల కామాక్షి దేవి ఆధ్వర్యంలో హనుమాన్ చాలిస్ మరియు కోలాట కార్యక్రమం నిర్వహించారు. కోలాట కార్యక్రమం విచ్చేసిన భక్తులను ఉత్సాహపరిచింది. కామాక్షి దేవి భక్తులకు భోజనం ఏర్పాట్లు చేశారు. నవరాత్రులు పూజ కార్యక్రమాలు జరిపించి 13 తేదిన శుక్రవారం అన్నదాన కార్యక్రమం జరుగును కావున భక్తులు అందరూ ఫల్గుణి జయప్రదం చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. ఈ పూజా కార్యక్రమంలో వీరమాచినేని శివ, సౌజన్య, వెలగపూడి సురేష్, నాగమణి, గూడవల్లి మధుసూదన్ రావు, ఊహ, పాలడుగు రామకృష్ణ, గూడవల్లి వంశీ, నవ్య, ముప్పాళ్ళ కిరణ్, విశ్వకాంత్, రవికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కాణిపాకం ఆలయ పవిత్రతను కాపాడండి - మాజీ మంత్రి గల్లా అరుణ కుమారి



**తిరుపతి:సెప్టెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మన రాష్ట్రములో ప్రసిద్ధి చెందిన దేవాలయాలలో కాణిపాకం శ్రీ వర సిద్ది వినాయక స్వామి దేవాలయము ఒకటిగా పేరొందిన విషయం మన అందరికి తెలిసిందే. రాష్ట్ర, దేశ, విదేశాలనుండి వేలాది మంది భక్తులు ప్రతి రోజు స్వామి వారి ని దర్శించుకొని తమ మొక్కులను తీర్చు కుంటున్నారు. అలాంటి పవిత్ర పుణ్యక్షేత్రంలో భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా, భక్తి బావాలు పెంపొందించేలా ఆలయ పరిసరాలను సుమారు 500 ల మీటర్ల విస్తీర్ణంలో తీర్చి దిద్దవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని మాజీ మంత్రి గల్లా అరుణ కుమారి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ఈ ఆలయం నుండి అగరంపల్లి వద్ద గల ఆర్చి వరకు మరియు ఐరాల క్రాస్ వద్ద కొత్తగా నిర్మించిన ఆర్చి వద్ద వివిధ రాజకీయ నాయకుల బ్యానెర్లతో వ్యాపార ప్రకటనలతో నిండి ఉన్నాయని, దీనివలన భక్తుల మనోభావాలు తీవ్రంగా దెబ్బ తింటున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కావున కలెక్టరు, స్థానిక ఎంఎల్ఏ సంబంధిత అధికారులకు తగు సూచనలు చేసి ఆలయ పరిసర ప్రాంతాలలో ఎటువంటి రాజకీయ కార్యకలాపాలకు మరియు బ్యానర్లకు చోటు ఇవ్వకుండా భక్తి పారవశ్యం పెంపొందించే విధంగా వెంటనే తగు చర్యలు తీసుకొనగలరని ఆమె తెలియజేశారు. అయితే అధికారులు దీనిపై ఏమాత్రం స్పందిస్తారో వేచి చూద్దాం.

# వరద ప్రభావిత ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన.



**–అవనిగడ్డ: సెప్టెంబర్ 9(వార్తాప్రభ ప్రతినిధి)** అవనిగడ్డ నియోజకవర్గంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ డికె బాలాజీ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తో కలిసి విస్తృతంగా పర్యటించారు.తొలుత పులిగడ్డ అక్విడెక్టు వద్ద వరద పరిస్థితిని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం పలుచోట్ల ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను , పాఠశాలలను సందర్శించి పరిశీలించిన కలెక్టర్ సమస్యలపై ఆరా తీశారు.ప్రభుత్వం సమకూర్చిన కిట్లను పంపిణీ చేశారు.ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు.నాగాయలంక మండలం ఎదురుమొండి దీవులను జిల్లా కలెక్టర్ డీ.కే.బాలాజీ, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పరిశీలించారు. సోమవారం ఏటిమొగ వద్ద నుంచి కృష్ణానదిలో పంటుపై వెళ్లి నది కోతను, జింకపాలెం వద్ద కోతకు గురైన కరకట్ట రోడ్డు పరిశీలించారు. ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. దీవుల ప్రజలు కరకట్ట రోడ్డు, దీవుల్లో దెబ్బతిన్న రోడ్ల సమస్యలు వారికి వివరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్, ఆర్డీఓ ఎం.వాణి, వివిధ శాఖల డివిజన్, మండల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు దుప్పట్లు, తువ్వాలు పంపిణీ



**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 9(వార్తాప్రభ)**బాపులపాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహిస్తున్న వరద బాధిత శిబిరంలో పామర్తి గౌతమ్, బెజవాడ విజయ్ ల సౌజన్యంతో 15000 విలువచేసే దుప్పట్లు మరియు టవల్స్ ను 100 మందికి పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టీవీ నాగేశ్వర రావు, పీడీ పామర్తి వేంకటేశ్వర రావు, రాఘవేంద్రరావు, చలపతి, జయరాజు, రవికుమార్, నాగమల్లేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనం సందర్భంగా రస్న, వాటర్ ప్యాకెట్లు పంపిణీ

## మతసామరస్యతను చాటిన క్రైస్తవులు,ముస్లింలు




**ఎమ్మిగనూరు సెప్టెంబర్ 9 వార్త ప్రభ** ఎమ్మిగనూరు వినాయక చవితి పండగ పురస్కరించుకొని సోమవారం వినాయక నిమజ్జనం సందర్భంగా కులమతాలకు అతీతంగా మతసామరస్యతను చాటుతూ క్రైస్తవులు, ముస్లింల ఆధ్వర్యంలో... మల్లెల గ్రూప్స్ అధినేత డా. మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు ఆధ్వర్యంలో... ఎమ్మిగనూరు పట్టణంలో... స్టేట్ బ్యాంకు సర్కిల్ దగ్గర ప్రజలకు రస్న, వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా పోలీస్ శాఖ అధికారులతో పాటు టిడిపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వి.జి.ఏ.దయ సాగర్, టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న,మాజీ ఆత్మ చైర్మన్ కందనాతి శ్రీనివాసులును ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే రాష్ట్ర ఉపాధ్యక్షులు లాల్ కోట ఖదీర్ భాష, ఐడియల్ యూత్ మూమెంట్ పట్టణ అధ్యక్షులు ముల్లా ఇస్మాయిల్, నేషనల్ యాంటీ కరప్షన్ రాష్ట్ర మహిళా సెక్రటరీ వసుంధర దేవి, మల్లెల గ్రూప్స్ సభ్యులు న్యూ లైఫ్ సామేలు,అజిత్, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

# పవన్ సేవలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం



**కంకిపాడు సెప్టెంబర్ 9 (వార్తా ప్రభ, ప్రతినిధి)**రాష్ట్ర డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి మరియు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేసే సేవలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలసౌరి అన్నారు. మండల కేంద్రమైన కంకిపాడు రాయల్ ఫంక్షన్ హాల్ నందు ముంపుకు గురైన గ్రామాలకు పవన్ కళ్యాణ్ ప్రకటించిన పంచాయతీకి లక్ష ఆర్థిక సాయం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ బాలశౌరి, పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్, పామర్రు, ఎమ్మెల్యే కుమార్ రాజా వరద కారణంగా ముంపు గురైనటువంటి పెనమలూరు నియోజకవర్గం లోని మండలాల్లోని గ్రామాలకు, పామర్రు నియోజవర్గం మండలంలోని గ్రామాలకు, గన్నవరం నియోజకవర్గంలోని మండలంలోని గ్రామాలకు, గుడివాడ నియోజకవర్గం లోని మండలంలోని గ్రామాలకు గ్రామ పంచాయితీ సర్పంచులకు లేదా కార్యదర్శిలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీలు రాష్ట్రానికి పట్టుకొమ్మలని భావించి ప్రభుత్వం అధికారంలో ఉన్న డిప్యూటీ సీఎం, ఆ శాఖ మంత్రిగా ఉన్న పవన్ కళ్యాణ్ తన సొంత నిధులు 400 పంచాయతీలకు ఒక్కొక్క పంచాయతీకి లక్ష రూపాయలు చొప్పున నాలుగు కోట్లు ప్రకటించి. అన్న మాట ప్రకారం చెక్కులు అందజేసిన స్ఫూర్తి ప్రదాత పవన్ కళ్యాణ్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్, పామర్రు జనసేన పార్టీ ఇంచార్జ్ టి. నరేష్, పెనమలూరు జనసేన పార్టీ ఇంచార్జ్ ముప్పా రాజా, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పోలవరం కుడి కాలువ కట్ట కోతకు గురైనా పట్టించుకోరా.....?

## భయం గుప్పెట్లో కవులూరు గ్రామస్తులు



**జి.కొండూరు: సెప్టెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇటీవల కురిసిన భారీ వర్షాలు కారణంగా పోలవరం కుడి ప్రధాన కాలువ కు పెద్ద ఎత్తున వరద నీరు వచ్చి చేరడంతో కవులూరు వద్ద ఎడమ కట్ట అక్కడక్కడ కోతకు గురైంది. దీంతో కవులూరు గ్రామస్తులు భయ పడుతున్నారు.కట్ట కోతకు గురైన చోట గండ్లు పడితే కవులూరు మునిగిపోయే ప్రమాదం ఉందని గ్రామస్తులు వాపోతున్నారు.మరోసారి బుడమేరు వాగు పొంగి ప్రవహిస్తే కట్ట కోతకు గురైన చోట గండ్లు పడే అవకాశం ఉందని అంటు న్నారు.ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి కోతకు గురైన చోట పోలవరం కట్టను బలోపేతం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రమాదకరంగా మారిన గోపాలపట్నం కొండవాలు ప్రాంతం

**విశాఖపట్నం, సెప్టెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** : విశాఖ జిల్లా గోపాలపట్నం కొండవాలు ప్రాంతం ప్రమాదకరంగా మారిం ది.జిల్లాలో రెండు రోజులుగా భారీ వర్షం కురుస్తోంది.కొండవాలు ప్రాం తంలోని పురాతన భవనాలు కూలి పోయే పరిస్థితికి చేరుకున్నారు. కొండవాలుకు నిర్మించిన రిటైనింగ్ వాల్ ఇప్పటికే కూలిపోయింది. కరెంట్ స్తంభాలు సైతం కూలిపోయే ప్రమాదంలో ఉన్నాయి.వర్షం మరిం తగా కురిస్తే భవనాలు,ఇళ్లు కూలి పోయే ప్రమాదం ఉంది. క్షణంలో నైనా భవనాలు పడిపోయే ప్రమా దం ఉండటంతో అధికారులు అప్రమత్తమయ్యాయి. భవనాలు, ఇళ్లను ఖాళీ చేయిస్తున్నారు.



## యుద్ధ ప్రాతిపదికన డ్రైనేజీ పనులు - ఎంపీడీవో ఎస్ వెంకటరమణ

**విన్నన్నపేట సెప్టెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండలంలో వేమిరెడ్డిపల్లి గ్రామంలో అధిక వర్షాల వలన నీరు నిలవకుండా డ్రైనేజీ వ్యవస్థను యుద్ధ ప్రాతిపదికన నిర్మిస్తున్నట్లు ఎంపీడీవో ఎన్ వెంకటరమణ తెలిపారు.

## 13వ తేదీన మారెమ్మ గుడి హుండీ లెక్కింపు

### –ఈవో వై సీతారామయ్య



**విన్నన్నపేట సెప్టెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక మండలంలోని పుట్రెల గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ మారెమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో 13వ తేదీ ఉదయం 10 గంటలకు కానుకల హుండీలను లెక్కించనున్నట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వై సీతారామయ్య మీడియా సమావేశంలో తెలిపారు. దేవాదాయ అధికారులు పోలీసు మరియు రెవెన్యూ గ్రామ పెద్దలు పాల్గొంటారని ఆయన చెప్పారు.

## రామన్నగూడెం లో 200 మంది వరద బాధితులకు బోజన ఏర్పాట్లు చేసిన పుట్టగుంట

**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 9(వార్తాప్రభ)**ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు బుడమేరు ప్రవాహం పెరగటంతో బాపులపాడు మండలం రామన్నగూడెంలో భారీగా వరద రావడంతో ఇళ్లు అన్ని మునిగిపోయాయి. పారిశ్రామిక వేత్త వ్యాన వత్ వాది



పుట్టగుంట సతీష్ కుమార్ ఆధ్వర్యంలో వైకుంఠ లక్ష్మీపురం గ్రామ ప్రజల సహకారంతో సోమవారం 200 మందికి బోజన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో అన్నే చైతన్య, అట్లూరి సత్యనారాయణ,పొట్లూరి జగన్మోహన్రావు ,వీరపనేని రాజా, చలసాని శ్రీనివాస్, చలసాని పూర్ణ బ్రహ్మయ్య, త్రిపురనేని సత్యనారాయణ , దోప్పులపూడి బాబు, రామన్నగూడెం సర్పంచ్ రెడ్డి వీరాంజనేయులు , ఈవో కాకరపర్తి బులి పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు అభినందనలు వెల్లువ.

**కూకట్ పల్లి,సెప్టెంబర్9(వార్తాప్రభ)** పిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ నూతనంగా నియమితులైన సందర్భంగా సోమవారం నాడు, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు, ఉపాధ్యక్షురాలు దుర్గారాణి ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళాలు నాయకురాలు, అరుణ, తదితరులు పాల్గొన్నారు.



## బహుజనులపై దాడులను సమైక్యంగా తిప్పి కొట్టాలి

### –సామాజిక న్యాయ సాధన సమితి సభలో వక్తలు




**కాకినాడసెప్టెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సమాజంలోనే ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీలపై జరుగుతున్న దాడులు స్త్రీలపై జరుగుతున్న అత్యాచారాలను సమైక్యంగా తిప్పి కొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని వక్తలు పిలుపునిచ్చారు. సామాజిక న్యాయ సాధన సమితి ఆవిర్భావ సభ స్థానిక యుటిఎఫ్ హోమ్ లో ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ప్రముఖ న్యాయవాది జవహార్ అలీ, దళిత సంఘ నాయకులు అయితా బత్తుల రామేశ్వరం, దడాల సుబ్బారావు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. సామాజిక న్యాయ సాధన సమితి ఏర్పాటు ఎంతైనా ఉందన్నారు. ఆయా వర్గాల ప్రజలు సమాజంలో ఎన్నో రుగ్మతలను ఎదుర్కొంటున్నారని వాటిని రూపుమాపేందుకు ఈ సమితి కృషి చేస్తుందన్నారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ భానుమతి, డాక్టర్ ఆనంద్, డాక్టర్ వెంకటరావు మాట్లాడుతూ సామాజిక న్యాయ సాధన సమితి తరపున ప్రజలకు ఉచిత మెడికల్ క్యాంపులు ఉచిత వైద్యం అందించేందుకు కృషి చేస్తామన్నారు. విద్య తోనే అన్ని సాధ్యమనే లక్ష్యంతో పేద విద్యార్థులకు సమితి తరపున తోడ్పాటు అందిస్తామని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జ్యోతిబాపూలే ఆశయాలు కనుగొనంగా నిమనజాతి వర్గాలకు ఈ శాంతి తరపున తోడ్పాటు అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో సమితి నాయకులు డాక్టర్ పవన్ కుమార్, విప్పర్తి సోమశేఖర్, పిల్లి రామారావు, టీ నూకరాజు, అద్వకేట్ మహమ్మద్ బషీర్ తదితరులు పాల్గొన్నారు

**నూతన కమిటీ అధ్యక్షులుగా డాక్టర్ భానుమతి** సామాజిక న్యాయ సాధన సమితి నూతన అధ్యక్షురాలుగా డాక్టర్ భానుమతి, ఉపాధ్యక్షులుగా వి సోమశేఖర్ పిల్లి రామారావు జనరల్ సెక్రటరీగా వీ నవీన్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా టీ నూకరాజు, ట్రెజరర్ గా బి రాంజీ, సెక్రటరీలుగా టీ పృథ్వీరాజు, మహమ్మద్ బషీర్, ముఖ్య సలహాదారులుగా ఐదవత్తుల రామేశ్వరం దడాల సుబ్బారావు, మరో పదిమంది సభ్యులతో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## వరద బాధితులకు అండగా ప్రభుత్వం చేస్తున్న కృషి దాతలు చేయూతనివ్వాలి..

■ వరద బాధితుల సహాయార్థం 50 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే రాముకు అందించిన కొండపల్లి ట్రస్ట్.. ■ డిపి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆహార పదార్థాలు సరఫరా..

■ అవోపా గుడివాడ శాఖ ఆధ్వర్యంలో దుప్పట్లు, ఆహార పదార్థాలు పంపిణీ..



**గుడివాడ, సెప్టెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి** వరద బాధితుల సహాయార్థం కొండపల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి చంద్రశేఖర్ రెడ్డి 50వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును.. ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ప్రకృతి విపత్తుకు సర్వం కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. బాధితుల సహాయార్థం ప్రభుత్వాలు చేస్తున్న కృషికి దాతలు పెద్ద మనసుతో ముందుకు వచ్చి తమ శక్తి మేరకు సహాయం అందించాలని కోరారు. ముఖ్యంగా ఎన్నడూ లేని విధంగా నందివాడ మండలం వరద ముంపులో ఉందని.. దాతలు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి వారికి అపన్న హస్తం అందించాలని ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ గుడివాడ శాఖ ప్రధాన కార్యదర్శి జి. రాజేంద్రప్రసాద్, టిడిపి నాయకులు కామేపల్లి తులసి బాబు, చేవూరు జగన్ మోహన్ రావు, గద్దం ప్రకాశ్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

**అవోపా గుడివాడ శాఖ ఆధ్వర్యంలో.. :** అవోపా వారి ఆధ్వర్యంలో వరద బాధితులకి సహాయం చేసే నిమిత్తము వారికి 200 దుప్పట్లు మరియు 300 మంది కి స్నాక్స్ కిట్ అందించడం జరిగింది. మరియు సజ్జా బర్నబాస్ స్కూలు, లలిత విద్యానికేతన్ ఉన్న ప్రాంతంలో చుట్టుపక్కల పల్లెటూర్లు మునిగిపోవడంతో అక్కడివాళ్ళకి బస ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో అక్కడికి వెళ్లి స్నాక్స్ కిట్, దుప్పట్లు అందజేయడం జరిగింది. అదేవిధంగా ఇంజనీరింగ్ కాలేజీ –గుడివాడ లో బస చేసినటువంటి ప్రాంతాల వారికి కూడా దుప్పట్లు, స్నాక్స్ కిట్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అ.వో.పా గుడివాడ సభ్యులు యొక్క సహకారంతో సుమారుగా 30 వేల రూపాయల విలువైనటువంటి సామాన్లన్నీ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కసెట్టి శ్రీనివాస్, రాధాకృష్ణ పోకూరి శ్రీనివాస్ నిఖిల్, గణేష్, ఉమా మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపు గ్రామాల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పర్యటన..

### వరద పెరుగుతుండడంతో ప్రజలను సురక్షిత ప్రాంతాల తరలింపుకు చర్యలు..

### నీటి ప్రవాహ అడ్డంకులను యుద్ధ ప్రాతిపదిగిన తొలగించాలంటూ అధికారులకు ఆదేశాలు..



**గుడివాడ :సెప్టెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నందివాడ మండలంలో వరద ముంపు గ్రామాల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పర్యటనలు కొనసాగుతున్నాయి. అధికారులు, పార్టీ నేతలతో కలిసి ప్రత్యేక బస్సులో మండలంలోని ముంపు గ్రామాలైన తమిరిశ, అనమనపూడి, శంకరంపాడు, పోలుకొండ గ్రామాల్లో సోమవారం ఉదయం ఎమ్మెల్యే రాము పర్యటన చేపట్టారు. పర్యటనలో భాగంగా ఎక్కడికక్కడ ప్రజలు రైతులతో.. ఎమ్మెల్యే రాము రోడ్లపైనే సమావేశం అవుతూ.. ప్రజల సంరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. తమిరిస గ్రామంలోనీ డ్రైన్లు, పంట కాలువల్లో నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న సమస్యలను రైతులు ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే ఇరిగేషన్ మరియు డ్రైనేజీ శాఖల అధికారులకు ఫోన్లు చేసి యుద్ధ ప్రాతిపదికన కాలువల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలంటూ ఆదేశించారు. అనమనపూడి గ్రామంలోకి వరద ఉధృతి పెరుగుతుండడంతో.. ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించే ఏర్పాట్లను ఎమ్మెల్యే రాము ఆదేశాల మేరకు అధికారులు చేపట్టారు. వాహనాలు వెళ్లలేని మారుమూల ప్రాంతాలకు సైతం మోటార్ బైక్ మరియు నీళ్లలో నడుచుకుంటూ వెళ్తున్న ఎమ్మెల్యే రాము.. ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడారు. వరద ఉధృతినీ దృష్టిలో ఉంచుకొని కాలువల్లో నీరు దిగువకు ప్రవహించేలా చర్యలు చేపడుతున్నామని రైతులకు తెలియజేశారు. పర్యటనలో భాగంగా చంద్రయ్య డ్రైన్ లో నీటి ప్రవాహాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే రాము.. ఎగువ నుండి వస్తున్న వరద నీటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రధానమైన చంద్రయ్య డ్రైన్ లో నేటి ప్రవాహ వివరాలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలంటూ అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ వర్షాల ప్రభావం, ఎగువ నుండి వస్తున్న వరద నీటి వల్ల మరో రెండు రోజులు ముంపు సమస్య కొనసాగుతుందని.. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, మండల పార్టీ అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, టిడిపి నేతలు ఉప్పల వెంకటేశ్వరరావు, చాట్రగడ్డ రవి, కొల్లి పెదబాబు, తమ్మారెడ్డి శీను, కరుణాకరరావు, సాయి గంగరాజు, తోట నాగరాజు, కృష్ణయ్య, మురళీ, తిరుమలరెడ్డి ఎంపీ, సుబ్రమణ్యం, రెవెన్యూ మరియు పలు ప్రభుత్వ శాఖల యంత్రాంగం, పోలీసులు, పలు గ్రామాల పెద్దలు, టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.



## బూదేకోడులో గుర్రపు డెక్క తొలగింపు

**పెడన, సెప్టెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పెడన మండలం నందిగామ పంచాయతీ పరిధిలో ని బూదే కోడు మురుగు కాలువలో గుర్రపు డెక్కను రైతులు సోమవారం స్వచ్ఛందంగా తొలగించారు. ఈ మురుగు కాలవ కింద దావోజీ పాలెం నందిగామ గ్రామాలకు చెందినదాదాపు 300 ఎకరాలు ఆయకట్టు సాగు అవుతుంది. ప్రస్తుతం పడుతున్న భారీ వర్షాలకు ఈ కోడు ముంపుకు గురైంది. రైతులు స్వచ్ఛందంగా గుర్రపు డెక్క తొలగింపు కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు నందిగామ జనసేన నాయకుడు క్రోవి సుందర రాజు తెలిపారు.

## ముంపు ప్రాంతాలను గుర్తించి సందర్శించిన ఎమ్మెల్యే పంతం నానాజీ



**కాకినాడ రూరల్ సెప్టెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఏలేరు రిజర్వాయరుకు సామర్థ్యానికి మించి వర్షపు నీరు చేరడంతో నిన్నటి నుండి ఆ వర్షపు నీటిని ఏలేరు రిజర్వాయర్ కాలువల ద్వారా క్రిందికి వదులుతున్న కారణంగా ఆ నీటి ప్రభావంతో కాకినాడ రూరల్ నియోజకవర్గంలోని కొన్ని లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురయ్యే అవకాశాలు ఉన్నందున ఆ ప్రాంతాలను గుర్తించి తిమ్మాపురం,తమ్మవరం,పి. వెంకటాపురం, సర్పవరం, కాకినాడ రూరల్ 48వ డివిజన్ మధురా నగర్ గోకులం, సాయి ధరణి నగర్ లను నేడు కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) సందర్శించి ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులతో మాట్లాడి అప్రమత్తంగా ఉండలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే ముంపు ప్రాంతాల ప్రజలను కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు ప్రభుత్వం ప్రజలకు కావలసిన వసతులు కల్పించడానికి సిద్ధంగా ఉందని ప్రజలకు ధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన,టీడీపీ బీజేపీ పార్టీల నాయకులు కార్యకర్తలు జన సైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి రమేష్,వెంకటేశ్వరరావు లు

**కూకట్ పల్లి,సెప్టెంబర్9(వార్తాప్రభ)**గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కూకట్ పల్లి నియోజక వర్గంలోని పలు ప్రాంతాలలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్, సీనియర్ నాయకులు గొట్టముక్కుల వెంకటేశ్వరరావులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కూకట్ పల్లి డివిజన్ కొమ్మని గడ్డ లోని శ్రీ నల్లపోచమ్మ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడిని దర్శించుకొని అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న కూకట్ పల్లి ఇన్చార్జి బండి రమేష్, కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు లు అన్న సంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## గోపిచంద్ సాహిత్యం సార్వజనీనం కావాలి..

### గుడివాడ లో ఘనంగా సినీ దర్శకులు త్రిపురనేని గోపిచంద్ 114వ జయంతి..



**గుడివాడ సెప్టెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** హేతువాది త్రిపురనేని గోపిచంద్ సాహిత్యం సార్వజనీనం కావాలని మున్సిపల్ మాజీ చైర్మన్ లంక దాసరి ప్రసాద్ పేర్కొన్నారు. తెలుగు భాషా వికాస సమితి సమన్వయకర్త డి.ఆర్.బి ప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక జైన్ దేవాలయ వీధిలోని శారద వికాస్ పబ్లిక్ స్కూల్ లో ఆదివారం సినీ దర్శకులు త్రిపురనేని గోపిచంద్ 114వ,జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లంక దాసరి ప్రసాద్ మాట్లాడుతూ ఈ ప్రాంత విశిష్టతను తన సాహిత్యం ద్వారా లోకానికి చాటిచెప్పిన సాహితీ దిగ్గజం పేర్కొన్నారు. ఈ సందర్భంగా చరిత్ర పరిశోధకుడు, విశ్రాంత స్పెషల్ గ్రేడ్ తహశీల్దార్, మచిలీపట్నం ప్రముఖులు డాll మహమ్మద్ సిలార్ కు కీ.శే త్రిపురనేని గోపిచంద్ సాహితీ స్ఫూర్తి పురస్కారం –2024 ను ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జేసిస్ పూర్వ అధ్యక్షుడు ఉరిటి రామారావు, లైన్స్ ప్రగతి అధ్యక్షుడు నల్లారి శేషగిరిరావులు విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. డైట్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఎమ్ వి జి ఆంజనేయులు, నరహరిశెట్టి ప్రసాద్, టీడీపీ నాయకులు సయ్యద్ జబీన్, సయ్యద్ గఫార్, ఇమామ్ పఠాన్ బేగ్, మోకా మాధవరావు, కోన రామారావు, పి.వి.వి భాను శంకరరావు, లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు, లంకపల్లి లాజర్, గుసుకుల మాల్యాద్రి, ఎమ్ వి శేఖర్, చింతలూరి సత్యనారాయణ, డాll పుల్లేటికుర్తి శ్రీనుబాబు, సిపిఎం నాయకులు పి.వి శ్రీనివాస్, అవిర్నేని వెంకటేశ్వరరావు, కొల్లాబత్తుల రామకృష్ణ, నూలు సాంబశివరావు, బండారు సురేష్ ,గుండాబత్తిన మరియ పీటర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో మూడో రోజుకు చేరుకున్న గణపతి నవరాత్రి మహోత్సవాలు..

### శ్రీ హేరంబ గణపతి అలంకారంలో దర్శనమిచ్చిన స్వామివారు..



**గుడివాడ సెప్టెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మెయిన్ రోడ్డులోని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న గణపతి నవరాత్రి మహోత్సవాలు మూడో రోజుకు చేరుకున్నాయి. ఈ క్రమంలో సోమవారం శ్రీ హేరంబ గణపతి అలంకారంలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాల నాలుగో రోజు మంగళవారం శ్రీ వీరగణపతి అలంకారంలో స్వామి వారి భక్తులకు దర్శనమిస్తారని దేవస్థానం చైర్మన్ సాయన రాజేష్ తెలియజేశారు. దేవస్థాన కమిటీ కమిటీ సభ్యులు శలంకాయల లీలా కుమారి, లోయ వాసు, వికృతి పోతురాజు, పంచుమర్తి శ్రీనివాసరావు, ఎరికపాటి సుశీల, వీరమాచినేని శైలజ, దేవస్థానం ఈ.ఓ వి.డి.డి. ప్రసాద్ తదితరులు దేవస్థానంలో ఉత్సవాలను పర్యవేక్షిస్తున్నారు.


## టివిఎస్ జుపిటర్ షోరూం ప్రారంభించిన ఎమ్మెల్యే పంతం నానాజీ

### అతివేగంగా డ్రైవింగ్ చేయరాదు

**కాకినాడ రూరల్ సెప్టెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కాకినాడ రూరల్ సర్పవరం ఎస్ ఆర్ ఎంటి మాల్ నందు అమరావతి షోరూం ఆధ్వర్యంలో జుపిటర్ (టివి ఎస్ జుపిటర్ ) లాంచింగ్ కార్యక్రమంలో



కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు పంతం నానాజీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంతం నానాజీ మీడియాతో మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత వహిస్తూ అడుగులు వేస్తున్న షోరూమ్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. ద్విచక్ర వాహనాలు అతి వేగంగా నడపరాదని,నడిపేటప్పుడు కచ్చితమైన జాగ్రత్తలు తీసుకుని హెల్మెట్ ఉపయోగించాలని ఈ వేదికగా యువకులకు,విద్యార్థులకు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం షోరూం మేనేజింగ్ డైరెక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ అందరికీ అందుబాటు ధరలో మా టివి ఎస్ జుపిటర్ అందుబాటులో తీసుకుని రావడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ రూరల్ నియోజకవర్గ కో కో- ఆర్డినేటర్ కటకం శెట్టి బాబీ, ఎమ్మెల్యే పంతం నానాజీ తనయుడు పంతం సందీప్, తూము కృష్ణ చైతన్య (బన్ను) జనసేన, టీడీపీ,భాజాపా నాయకులు,కార్యకర్తలు,జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.



ప్రమాదమని తెలిసినా.....! ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలం హెచ్.ముత్యాలంపాడు వద్ద బుడమేరు వాగుపై ఉన్న వంతెన కూలిపోయి ప్రమాదకర స్థితి లో ఉన్నా పాదచారులు నిర్లక్ష్యంగా వంతెన దాటుతున్నారు.

– వార్తా ప్రభ ప్రతినిధి –జి.కొండూరు

# పేదల సంక్షేమే ధ్యేయంగా




# తెలంగాణ ప్రభుత్వం

## ■ శాసన సభ్యులు అరికపూడి గాంధీ

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 9 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి మండలం పరిధిలోని కొండాపూర్,గచ్చిబౌలి,శేరిలింగంపల్లి,మాదాపూర్,మియాపూర్,హాఫీజ్ పేట్,చందానగర్,భారతి నగర్(పార్ట్) డివిజన్ల పరిధిలో కల్యాణ లక్ష్మి /షాదిముబారక్ పథకం ద్వారా 111 మంది లబ్ధిదారులకు మంజూరైనరూ. 1కోటి 11లక్షల 12 వేల 876 ఆర్థిక సహాయాన్ని మియాపూర్ లోనిక్యాంప్ కార్యాలయంలోఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీహౌ మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతిఅని, పేదింటి ఆడబిడ్డకు పెద్దన్న లాగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘునాథ్ రెడ్డి, బాలింగ్ గౌతమ్ గౌడ్,శ్రీనివాస్ యాదవ్,అన్వర్ షరీఫ్, గంగాధర్,ప్రసాద్,చంద్రిక ప్రసాద్ గౌడ్,సుప్రజ పాల్గొన్నారు.

# పేదల సంక్షేమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం

## శాసన సభ్యులు అరికపూడి గాంధీ





**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 9 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి మండలం పరిధిలోని కొండాపూర్,గచ్చిబౌలి,శేరిలింగంపల్లి,మాదాపూర్,మియాపూర్,హాఫీజ్ పేట్,చందానగర్,భారతి నగర్(పార్ట్) డివిజన్ల పరిధిలో కల్యాణ లక్ష్మి /షాదిముబారక్ పథకం ద్వారాహౌ 111 మంది లబ్ధిదారులకు మంజూరైనరూ. 1కోటి 11లక్షల 12 వేల 876హౌ ఆర్థిక సహాయాన్నిహౌ మియాపూర్ లోనిహౌక్యాంప్ కార్యాలయంలోహౌఎమ్మెల్యేహౌ ఆరెకపూడి గాంధీహౌ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీహౌ మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిహౌ పేదల పక్షపాతిఅని, పేదింటి ఆడబిడ్డకు పెద్దన్న లాగా నిలుస్తున్నారనిహౌ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘునాథ్ రెడ్డి, బాలింగ్ గౌతమ్ గౌడ్,శ్రీనివాస్ యాదవ్,అన్వర్ షరీఫ్, గంగాధర్,ప్రసాద్,చంద్రిక ప్రసాద్ గౌడ్,సుప్రజహౌ పాల్గొన్నారు.

# వరద భాదితులకు అండగా నిలిచిన ముస్లిం మైనార్టీలు

**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 09(వార్తా ప్రభ ప్రతినిధి):–** మైలవరం ముస్లిం మైనార్టీలు వరద బాధితులకు అండగా నిలిచేందుకు ముందుకు వచ్చారు. మైలవరం వైస్ ఎంపీపీ షేక్ అబ్దుల్ రహీం నాయకత్వంలో సేవ చేసేందుకు చేయి చేయి కలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా వరద ముంపుకు గురైన ప్రాంతాల్లో నిత్యావసరాలు, కూరగాయలు, దుప్పట్లు, మంచినీరు బాటిల్స్ పంపిణీ చేశారు. ముస్లిం మైనార్టీ సోదరులందరూ కలిసి సుమారు 5 లక్షల రూపాయల వ్యయంతో సుమారు 12 వందల కుటుంబాలకు పైగా నిత్యావసరాల పంపిణీ చేశారు. ఇబ్రహీంపట్నం గాజులు పేట్టలో 400 కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు, మైలవరం వైస్ ఎంపీపీ అబ్దుల్ రహీం మాట్లాడుతూ దీన స్థితిలో ఉన్న వరద భాదిత కుటుంబాలను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపు ఇచ్చారు. వరద బాధితులతో స్వయంగా మాట్లాడి ధైర్యం చెప్పారు. ప్రభుత్వ యంత్రాంగం పని చేస్తుందని, కష్టకాలంలో ప్రజలకు అండగా ఉండేందుకు తమ వంతు కృషిగా నిత్య అవసర సరుకులు అందజేస్తున్నామని తెలిపారు. బాధితులు ఎవరు అధైర్యపడవలసిన అవసరం లేదని అల్లాహ్ దయతో అందరికీ మంచి జరుగుతుందని బాధితులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మైలవరం ముస్లిం సొసైటీ అధ్యక్షులు మెహమ్మద్ కాజా మొహిద్దిన్, ఇబ్రహీం, మైలవరం టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు బాజీ, టిఎన్టియుసి మండలాధ్యక్షులు కరీం దాదా, మండల మైనార్టీ అధ్యక్షులు సుభాని, కలకాల కో ఆప్షన్ సభ్యులు సుభాని, మైనార్టీ నాయకులు బాజీ, అఫ్జల్, ఇబ్రహీంపట్నం మైనార్టీ నాయకులు షేక్ సర్వాహెబ్ (గోరె),మహబుబ్ సుభాని, జిలాని, షమీయుల్లా, ఖాదర్, తదితరులు పాల్గొన్నారు.



# వరద ముంపు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించిన రాష్ట్ర మంత్రులు, అధికారులు

**మచిలీపట్నం సెప్టెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం జిల్లాలో అధిక వర్షాలు, వరదల కారణంగా ముంపు బారిన పడిన ప్రజలను జిల్లా యంత్రాంగం అహర్నిశలు శ్రమిస్తూ సంరక్షిస్తున్నది. జిల్లా కలెక్టర్ డి.కే. బాలాజీ ఒకవైపు ముంపు ప్రాంతాలలో పర్యటిస్తూనే మరోపక్క ఎప్పటికప్పుడు సమావేశాలు, వీడియో కాన్ఫరెన్స్ లు నిర్వహించడంతో పాటు చరవాణి ద్వారా జిల్లా అధికారులను, క్షేత్రాధికారులను వరద సహాయక చర్యలు ముమ్మరంగా చేపట్టాలని అప్రమత్తం చేస్తున్నారు. అదేవిధంగా రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, రాష్ట్ర బిసి సంక్షేమం, ఆర్థిక బలహీన వర్గాలు, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత, బందరు ఎంపీ వల్లభనేని బాలశౌరి, జిల్లా నియోజకవర్గాల శాసన సభ్యులు జిల్లాలోని ముంపు ప్రాంతాలలో పర్యటించి నిత్యం ప్రజలను అప్రమత్తం చేస్తూ సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. లోతట్టు ప్రాంత ప్రజలను వీలుని బట్టి బస్సులు, ట్రాక్టర్లు, బోట్లలో సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాస కేంద్రాల్లో వారికి ఉదయం అల్పాహారంతో పాటు మధ్యాహ్నం రాత్రి సమయాలలో నాణ్యమైన భోజనం, తాగునీరు ఏర్పాట్లు ఇతర వసతులు కల్పించాలని మంత్రులు, ఉన్నతాధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పునరావాస కేంద్రాల వద్ద వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు అవసరమైన మందులు, వైద్య సిబ్బందితో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. ముంపుకు



గురయ్యే ప్రాంతాలలోని గర్భిణీ స్త్రీలను ముందుగానే గుర్తించి సురక్షితంగా ప్రభుత్వ ఆసుపత్రులకు చేర్చి వైద్య సేవలు అందేలా చేశారు. జిల్లాలోని 16 మండలాల్లోగల 97 గ్రామాలకు గాను, 68 గ్రామాల్లో వరద ప్రభావం చూపగా ఇప్పటివరకు 68 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి 11,287 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ప్రస్తుతం 41 పునరావాస కేంద్రాలు, 41 వైద్య శిబిరాలు నడుస్తుండగా అందులో 6,666 మంది సురక్షితంగా ఉన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పశువులకు 18.9 మెట్రిక్ టన్నుల పశు గ్రాసాన్ని ఉచితంగా పంపిణీ చేశారు జిల్లాకు 40 మంది ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్ సిబ్బందిని రప్పించి వారి ద్వారా వరద బాధిత ప్రజలకు సేవలందిస్తున్నారు. బందరు డివిజన్లోని చల్లపల్లి, నాగాయలంక, మోపిదేవి, కోడూరు, అవనిగడ్డ, పెడన మండలాల్లో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా వరద ప్రభావిత ప్రాంతాలలో నిత్యవసర సరుకులైన 25 కిలోల బియ్యం, ఒక కిలో కందిపప్పు, ఒక కిలో చక్కెర, ఒక లీటర్ పామోలిన్ నూనె, 2 కిలోల ఉల్లిపాయలు, 2 కిలోల బంగాళదుంపలు చొప్పున ఉచితంగా వరద బాధితుల కుటుంబాలకు నేరుగా అందేలా ఏర్పాట్లు చేశారు. అంతేకాకుండా ఇంటింటికి వైద్య సేవల కిట్లులను కూడా పంపిణీ చేయించారు. జిల్లాలో 266 విద్యుత్ సబ్స్టేషన్లు, ఫీడర్లు, స్తంభాలు, వర్షానికి దెబ్బతినగా వాటిని యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించడం జరిగింది.

# మచిలీపట్నం జిజిహెచ్ లో నిరసన

## కాంట్రాక్ట్ నర్సులకు న్యాయం చేయాలంటూ డిమాండ్



**మచిలీపట్నం సెప్టెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం, ప్రభుత్వం 115 జీవోని రద్దు చేసి నర్సింగ్ వ్యవస్థను ఆదుకోవాలని సర్వజన ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ నర్సు ఉద్యోగులు డిమాండ్ చేశారు. సోమవారం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆవరణంలో ఆంధ్రప్రదేశ్ నర్సింగ్ స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ నర్సు ఉద్యోగులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నర్సులు మాట్లాడుతూ ఏఎన్ఎంలకు ఇంటెన్సీ ఫైడ్ శిక్షణ ఇచ్చి జీఎన్ఎంలుగా ప్రమోషన్ ఇస్తున్నారని దీనికి సంబంధించిన జీవో 115 ను ప్రభుత్వం వెంటనే రద్దు చెయ్యాలని అన్నారు. గత కొన్ని సంవత్సరలుగా ప్రభుత్వం రెగ్యులర్ నోటిఫికేషన్ ను విడుదల చేయటం లేదని దీనివల్ల కాంటాక్ట్ ఉద్యోగులుగా ఉన్న నర్సులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోవిడ్ సమయంలో తమ ప్రాణాలకు తెగించి ప్రజా శ్రేయస్సు కోసం కాంట్రాక్ట్ నర్సు ఉద్యోగులుగా పనిచేస్తున్నామని, ఆర్థికంగా వెనుకబడి ఉన్న కొంతమంది కాంట్రాక్ట్ నర్స్ ఉద్యోగులు ఉద్యోగ భద్రత లేక నష్టపోతున్నారని, ఆర్థికంగా కూడా కష్టాలు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం మా సమస్యను దృష్టిలో ఉంచుకొని కాంట్రాక్ట్ నర్సులను వెంటనే పర్మినెంట్ చేయాలని అన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులుగా గా పనిచేస్తున్న నర్సులను దృష్టిలో ఉంచుకొని ఏఎన్ఎం గా పనిచేస్తున్న వారికి ఇంటెన్సీ ఫైడ్ శిక్షణ ఇచ్చి స్టాఫ్ నర్స్ గా ఉద్యోగం ఇవ్వడాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని అన్నారు. 115 జీవో వ్యతిరేకిస్తూ అత్యవసర సేవల విధులు నిర్వహిస్తూ దశల వారిగా నిరసన తెలుపుతున్నామని, ప్రభుత్వం వెంటనే స్పందించి కాంట్రాక్ట్ నర్స్ ఉద్యోగులను పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రతను కల్పించాలని లేకపోతే ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్ మార్కులలో వెయిటేజ్ ఇవ్వాలని కాంట్రాక్ట్ నర్సులు కోరుతున్నారు. ఈ నిరసన కార్యక్రమంలో డి. ఉష కిరణ్మై జిజిహెచ్ హాస్పిటల్ కాంట్రాక్ట్ నర్సు ఉద్యోగుల ప్రెసిడెంట్, కాంట్రాక్ట్ నర్సులు శివ మల్లేశ్వరి, దుర్గ భవాని, గౌతమి, నాగలక్ష్మి, చిలకమ్మా, నాగ భవాని, అనంతలక్ష్మి, చల్లవేణి ,షకీరా తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న ఏపీఎంపిఏ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్



**పెనుగంచిప్రోలు సెప్టెంబర్ 9 (వార్తప్రభ)** గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి దేవస్థానాన్ని ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరాం యాదవ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంధువుల మొక్కుబడి కార్యక్రమం భాగంగా దేవస్థానాన్ని దర్శించుకోవడం జరిగిందని తెలియజేసారు. దేవస్థానంలో సౌకర్యాలు బాగా ఉన్నాయని పిలిచిన పలికే శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి గోపయ్య స్వామిని దర్శించుకోవడం ఎంతో సంతోషాన్ని కలగ చేసిందని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు శ్రీరామ్ యాదవ్ కి ఆశీర్వచనం చేసి స్వామి అమ్మవారి వారి శేష వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంపీఏ జిల్లా కార్యదర్శి కళ్యాణపు సూర్య ప్రకాష్,గడ్డం రాంబాబు యాదవ్, బూర యశ్వంత్ గౌడ్, దండా రామకృష్ణ, రామకృష్ణ, శ్రీను యాదవ్, శ్రీరామ్ యాదవ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పంచాయితీలకు పవన్ కళ్యాణ్ ఆర్థిక సహాయం చేయడం అభినందనీయం

## –ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ –కమ్యూనిటీ హాల్లో చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వసంత



**జి.కొండూరు: సెప్టెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వరద ముంపుకు గురైన గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆర్థిక సహాయం అందించడం అభినందనీయ మని మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ కొనియాడారు. స్థానిక మండల పరిషత్ కమ్యూనిటీ భవనంలో సోమవారం గ్రామపంచాయతీలకు ప్రకటించిన ఆర్థిక సహాయం చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మహాకూటమి నాయకు లతో కలిసి ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మైలవరం నియోజక వర్గం ఇంచార్జ్ అక్కల రామ్మోహన్ (గాంధీ)అధ్యక్షతన ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పురుషులందు పుణ్యపురుషులు వేరయా అలాంటి పుణ్యపురుషుడు పవన్ కళ్యాణ్ అని అన్నారు. వరద ముంపునకు గురైన గ్రామ పంచాయతీ లకు నేను సైతం అంటూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సుమారు 400 గ్రామ పంచాయతీలకు 4 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం ప్రకటించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దాతృత్వాన్ని కొనియాడారు. ఉప ముఖ్యమంత్రి హోదాలో ప్రభుత్వంలో భాగస్వామ్యులుగా ఉన్నప్పటికి తన వంతు సహాయం అందించడంతో పాటు ప్రతి గ్రామ పంచాయతీ కి నేరుగా అ నిధులు అందించడం వల్ల గ్రామ పంచాయతీలు ఆర్థికంగా బలోపేతం అవుతాయని వెల్లడించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ లు,కార్యదర్శులు ఈ నిధులను గ్రామాల్లో అత్యవసర పనులకు ఉపయోగించి ప్రజలకు సేవలందించాలని ఎమ్మెల్యే సూచించా రు. అనంతరం ఒక్కొక్క గ్రామ పంచాయతీ కి లక్ష రూపాయల చొప్పున మైలవరం నియోజకవర్గ పరిధిలో 31 గ్రామ పంచాయతీలు, తిరువూరు నియోజకవర్గంలో 20 గ్రామ పంచాయతీలకు గాను 51 లక్షల రూపాయలు విలువగల చెక్కులను అయా గ్రామ పంచాయతీ సర్పంచ్ లు కార్యదర్శులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ నూతులపాటి బాల కోటేశ్వరరావు(బాల),తిరువూరు మైలవరం నియోజకవర్గ గ్రామ పంచాయతీ లకు చెందిన సర్పంచ్ లు, జనసేన,బీజేపీ,తెలుగుదేశం పార్టీల నాయకులు తహశీల్దారులు,ఎంపిడివో లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# గణపతి పూజలో ఎంపీ, ఎమ్మెల్యే.



**కంకిపాడు సెప్టెంబర్ 9 (వార్తా ప్రభ, ప్రతినిధి)** మండల కేంద్రమైన కంకిపాడులోని వినాయకుని నవరాత్రుల్లో భాగంగా రైతు బజార్ వద్ద ఏర్పాటు చేసినటువంటి గణపతి స్వామికి మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు బాలసౌరి, పెనమలూరు శాసనసభ్యులు బోడె ప్రసాద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరదల ప్రభావంతో సర్వం కోల్పోయిన కుటుంబాలు వారికి మనోధర్యం ప్రసాదించి త్వరగా కోలుకోవాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ, నియోజకవర్గ జనసేన సమన్వయకర్త ముప్పారాజ, కమిటీ సభ్యులు ఏనుగు జయప్రకాష్, సుదీర్, పవన్, రాజా కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# కాంగ్రెస్ చీఫ్ బి. మహేష్ కుమార్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 9 (వార్తాప్రభ) :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన బి. మహేష్ కుమార్ గౌడ్ ని ఆదివారం మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పట్నం సునీత మహేందర్ రెడ్డి, మేడ్చల్ –మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు డా.ఎఎఅవిజె జేమ్స్, దమ్ముని శ్రవణ్ కుమార్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, నర్సింగ్ రావు, నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధికి యలమంచి రాజారావు 10 లక్షల విరాళం

**విజయవాడ, సెప్టెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్టీఆర్ కలెక్టరేట్ లో ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ మాజీ చైర్మన్ డా. యలమంచిలి రాజారావు ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 10 లక్షల విరాళం అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజారావు మాట్లాడుతూ వయసును కూడా లెక్కచేయకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల కోసం అహర్నిశలు శ్రమ వడుతున్నార న్నారు. తన వంతుగా వరద బాధితుల కోసం రూ. 10 లక్షల విరాళం అందిస్తున్నా అన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ కూడా మీకు తోచింది సాయం చేయమని కోరారు.. వరద బాధితుల కోసం ప్రభుత్వం శాయశక్తులా కృషి చేస్తోందని, ఇలాంటి సమయంలోనే మనందరం ప్రభుత్వానికి అండగా నిలబడాల్సిన సమయం ఉందని, ఎవరి స్తోమతను బట్టి వారు వరద బాధితుల కోసం సాయం చేసేందుకు లక్షలాదిగా తరలి వచ్చి ముఖ్యమంత్రి సహాయ నిధికి సాయం అందించాలని ప్రజలకు డా.రాజారావు పిలుపునిచ్చారు.



# అకాలంగా మృతి చెందిన స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం



**తొర్రూర్ సెప్టెంబర్ 9(వార్తా ప్రభ)** మండలంలోనివెంకటాపురం గ్రామానికి చెందిన గుండాల నరసయ్య ఇటీవల పడిన వర్షాలకు ప్రమాద వశత్తు చెరువులో పడి అకాలంగా మృతి చెందడం జరిగింది. నరసయ్య 1989 –90 ఎస్ఎస్సి పెద్ద ముప్పారం లో చదవడం జరిగింది. ఆయనతో చదివిన తోటి స్నేహితులు గుండాల నరసయ్య అకాల మృతికి తీవ్ర దిగ్భ్రాంతి చెంది మృతుని కుటుంబాన్ని పిల్లల్ని పరామర్శించి వారి ప్రగాడ సానుభూతిని తెలియజేశారు . అనంతరం నరసయ్య కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ రెడ్డి కొండాపురం సైదులు మిడతపల్లి వెంకన్న వెంకటేశ్వర్లు సుందర్ ఐలయ్య ఎస్ వెంకన్న పి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరులో యువకుని గల్లంతు

## ప్రాణాల మీదకు వచ్చిన పందెం



**నందిగామ సెప్టెంబర్ 9 (వార్త ప్రభ)** సరదా కోసం పందెం వేసి కుటుంబాన్ని శోకసముద్రంలో మిగిల్చిన ఒక యువకుని ఉద్దంతం సోమవారం వెలుగులోకి వచ్చింది. సేకరించిన వివరాల మేరకు పట్టణంలోని ఏడవ వార్డుకు చెందిన మాడుగుల గోపి అలియాస్ చంటి తన మిత్రునితో 2000 రూపాయల పందెం వేసి ఇరువురు పెద్ద బ్రిడ్జి వద్ద మున్నేరులోకి ఈతకు దూకారు. వరద ప్రవాహానికి కొట్టుకుపోయిన యువకులలో ఒకరు చెట్టు కొమ్మను పట్టుకొని ప్రాణాలు నిలుపుకోగా చంటి వరదలో కొట్టుకుపోయినట్టు తెలియ వచ్చింది. నందిగామ సర్కిల్ ఇన్స్పెక్టర్ వై వి వి ఎల్ నాయుడు ఆధ్వర్యంలో రిస్క్యూ టీమ్ మున్నేరులో గాలింపులు చర్యలను చేపట్టారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188